# యెహోషువ 10వ అధ్యాయము

## గిబియోను యుద్ధము

1 యెహోషువ హాయిని పట్టుకొనిన సంగతియు; అతడు యెరికోను దాని రాజును నిర్మూలముచేసినట్టు హాయిని దాని రాజును
నిర్మూలముచేసిన సంగతియు, గిబియోను నివాసులు ఇశ్రాయేలీయు లతో సంధిచేసికొని వారితో కలిసికొనిన సంగతియు యెరూషలేము
రాజైన అదోనీసెదకు వినినప్పుడు అతడును అతని జనులును మిగుల భయపడిరి. 2 ఏలయనగా గిబియోను గొప్ప పట్టణమైన రాజ
ధానులలో ఉంచబడినది; అది హాయికంటె గొప్పది, అక్కడి జనులందరు శూరులు అంతట యెరూషలేము రాజైన అదోనీసెదెకు –
గిబియోనీయులు యెహోషువతోను ఇశ్రాయేలీయులతోను సంధిచేసియున్నారు. మీరు నా యొద్దకు వచ్చి నాకు సహాయము చేసిన
యెడల మనము వారి పట్టణమును నాశనము చేయుదమని 3 హెబ్రోను రాజైన హోహామునొద్దకును, యర్మూతు రాజైన పిరాము
నొద్దకును, 4 లాకీషురాజైన యాఫీయయొద్దకును ఎగ్లోను రాజైన దెబీరునొద్దకును వర్తమానము పంపెను. 5 కాబట్టి అమోరీయుల
అయిదుగురు రాజులను, అనగా యెరూషలేము రాజును హెబ్రోను రాజును యర్మూతు రాజును లాకీషు రాజును ఎగ్లోను రాజును
కూడుకొని,తఆమును తమ సేనలన్నియు బయలుదేరి, గిబియోను ముందర దిగి, గిబియోనీయులతో యుద్ధముచేసిరి. 6 గిబియోనీయులు
– మన్యములలో నివసించు అమోరీయుల రాజులందరు కూడి మా మీదికి దండెత్తి వచ్చియునానరు గనుక, నీ దాసులను చెయ్యి
విడువక త్వరగా మాయొద్దకు వచ్చి మాకు సహాయముచేసి మమ్మును రక్షించుమని గిల్గాలులో దిగియున్న పాళెములో యెహోషువకు
వర్తమానము పంపగా

**Joshua 10** ***Five kings war against Gibeon.*** 10:1 Now it came to pass, when Adoni-zedek king of Jerusalem had heard how Joshua had taken Ai, and had utterly destroyed it; as he had done to Jericho and her king, so he had done to Ai and her king; and how the inhabitants of Gibeon had made peace with Israel, and were among them; 10:2 That they feared greatly, because Gibeon *was* a great city, as one of the royal cities, and because it *was* greater than Ai, and all the men thereof *were* mighty. 10:3 Wherefore Adoni-zedek king of Jerusalem sent unto Hoham king of Hebron, and unto Piram king of Jarmuth, and unto Japhia king of Lachish, and unto Debir king of Eglon, saying, 10:4 Come up unto me, and help me, that we may smite Gibeon: for it hath made peace with Joshua and with the children of Israel. 10:5 Therefore the five kings of the Amorites, the king of Jerusalem, the king of Hebron, the king of Jarmuth, the king of Lachish, the king of Eglon, gathered themselves together, and went up, they and all their hosts, and encamped before Gibeon, and made war against it. 10:6 And the men of Gibeon sent unto Joshua to the camp to Gilgal, saying, Slack not thy hand from thy servants; come up to us quickly, and save us, and help us: for all the kings of the Amorites that dwell in the mountains are gathered together against us.

## సూర్య చంద్రులు నిలుచుట

7 యెహోషువయును అతనియొద్దనున్న యోధులందరును పరాక్రమముగల శూరులందరును గిల్గాలునుండి బయలుదేరిరి.
8 అప్పుడు యెహోవా – వారికి భయపడకును, నీ చేతికి వారిని అప్పగించుచున్నాను, వారిలో ఎవడును నీ యెదుట నిలువడని
యెహోషువతో సెలవియ్యగా 9యెహోషువ గిల్గాలునుండి ఆ రాత్రి అంతయు నడచి వారి మీద హఠాత్తుగా పడెను. 10 అప్పుడు
యెహోవా ఇశ్రాయేలీయుల యెదుట వారిని కలవరపరచగా యెహోషువ గిబియోను నెదుట మహా ఘోరముగా వారిని హతము చేసెను.
బేత్ హోరేనుకు పైకి పోవుమార్గమున అజేకావరకును మక్కేదావరకును యోధులు వారిని తరిమి హతము చేయుచు వచ్చిరి. 11 మరియు
వారు ఇశ్రాయేలీయుల యెదుటనుండి బేత్హోరోనుకు దిగిపోవు త్రోవను పారిపోవుచుండగా, వారు అజేకాకు వచ్చువరకు యెహోవా
ఆకాశమునుండి గొప్ప వడగండ్లను వారిమీద పడవేసెను గనుక వారు దానిచేత చనిపోయిరి. ఇశ్రాయేలీయులు కత్తివాత చంపిన వారి
కంటె ఆ వడగండ్లచేత చచ్చినవారు ఎక్కువమంది యయిరి. 12 యెహోవ ఇశ్రాయేలీయుల యెదుట అమోరీయులను అప్పగించిన
దినమున, ఇశ్రాయేలీయులు వినుచుండగా యెహోషువ యెహోవాకు ప్రార్థనచేసెను –సూర్యుడా, నీవు గిబియోనులో నిలువు.చంద్రుడా,
నీవు అయ్యాలోను లోయలో నిలువుము.జనులు తమ శత్రువులమీద పగతీర్చుకొనువరకుసూర్యుడు నిలిచెను చంద్రుడు ఆగెను అను
మాట యాషారు గ్రంథములో వ్రాయబడియున్నది గదా. 13 – సూర్యుడు ఆకాశమధ్యమున నిలిచి యించుమించు ఒకనాడెల్ల అస్తమింప
త్వరపడలేదు. 14 యెహోవా ఒక నరుని మనవి వినిన ఆ దినమువంటి దినము దానికి ముదేగాని దానికి తరువాతనేగాని యుండలేదు;
నాడు యెహోవా ఇశ్రాయేలీయుల పక్షముగా యుద్ధము చేసెను.

***Joshua succours Gibeon The sun and moon stand still.*** 10:7 So Joshua ascended from Gilgal, he, and all the people of war with him, and all the mighty men of valour. 10:8 And the LORD said unto Joshua, Fear them not: for I have delivered them into thine hand; there shall not a man of them stand before thee. 10:9 Joshua therefore came unto them suddenly, *and* went

up from Gilgal all night. 10:10 And the LORD discomfited them before Israel, and slew them with a great slaughter at Gibeon, and chased them along the way that goeth up to Beth-horon, and smote them to Azekah, and unto Makkedah. 10:11 And it came to pass, as they fled from before Israel, *and* were in the going down to Beth-horon, that the LORD cast down great stones from heaven upon them unto Azekah, and they died: *they were* more which died with hailstones than they whom the children of Israel slew with the sword. 10:12 Then spake Joshua to the LORD in the day when the LORD delivered up the Amorites before the children of Israel, and he said in the sight of Israel, Sun, stand thou still upon Gibeon; and thou, Moon, in the valley of Ajalon. 10:13 And the sun stood still, and the moon stayed, until the people had avenged themselves upon their enemies. *Is* not this written in the book of Jasher? So the sun stood still in the midst of heaven, and hasted not to go down about a whole day. 10:14 And there was no day like that before it or after it, that the LORD hearkened unto the voice of a man: for the LORD fought for Israel.

## అయిదుగురు రాజులను కొట్టి చంపి ఉరి తీయుట

15 అప్పుడు యెహోషువయు అతనితోకూడ ఇశ్రాయేలీయులందరును గిల్గాలులోనున్న పాళెములోనికి తిరిగి వచ్చిరి.
16 ఆ రాజులయిదుగురు పారిపోయి మక్కేదాయందలి గుహలో దాగి యుండిరి. 17 మక్కేదాయందలి గుహలో దాగియున్న ఆ రాజు
లయిదుగురు దొరికిరని యెహోషువకు తెలుపబడినప్పుడు 18 యెహోషువ – ఆ గుహ ద్వారమున కడ్డముగా గొప్ప రాళ్లను దొర్లించి
వారిని కాచుటకు మనుష్యులను ఉంచుడి. 19 మీ దేవుడైన యెహోవా మీ శత్రువులను మీ చేతికి అప్పగించియున్నాడు గనుకవారిని
తమ పట్టణములలోనికి మరల వెళ్లనీయకుండ మీరు నిలువక వారిని తరిమి వారి వెనుకటివారిని కొట్టివేయుడనెను. 20 వారు
బొత్తుగా నశించువరకు యెహోషువయు ఇశ్రాయేలీయులును బహు జనసంహారము చేయుట కడతేర్చిన తరువాత వారిలో మిగిలియున్న
వారు ప్రాకారముగల పట్టణములలో చొచ్చిరి. 21 జనులందరు మక్కేదాయందలి పాళెములోనున్న యెహోషువ యొద్దకు సురక్షితముగా
తిరిగి వచ్చిరి. ఇశ్రాయేలీయులకు విరోధముగా ఒక మాటయైన ఆడుటకు ఎవనికిని గుండె చాలకపోయెను. 22 యెహోషువ – ఆ
గుహకు అడ్డము తీసివేసి గుహలోనుండి ఆ అయిదుగురు రాజులను నా యొద్దకు తీసికొనిరండని చెప్పగా 23 వారు ఆలాగుచేసి,
యెరూషలేము రాజును హెబ్రోను రాజును యర్మూతు రాజును లాకీషు రాజును ఎగ్లోను రాజును ఆ రాజుల నయిదుగురిని ఆ గుహలో
నుండి అతని యొద్దకు తీసికొని వచ్చిరి. 24 వారు ఆ రాజులను వెలుపలికి రప్పించి యెహోషువ యొద్దకు తీసికొని వచ్చినప్పుడు
యెహోషువ ఇశ్రాయేలీయులంనందరిని పిలిపించి, తనతో యుద్ధమునకు వెళ్లివచ్చిన యోధుల అధిపతులతో– మీరు దగ్గరకు రండి;
ఈ రాజుల మెడల మీద మీ పాదముల నుంచుడని చెప్పగా వారు దగ్గరకు వచ్చి వారి మెడల మీద తమ పాదములనుంచిరి.
25 అప్పుడు యెహోషువ వారితో – మీరు భయపడకుడి, జడియకుడి, దృఢత్వము వహించి ధైర్యముగా నుండుడి, మీరు ఎవరితో
యుద్ధము చేయుదురో ఆ శత్రువులకందరికి యెహోవా వీరికి చేసినట్టు చేయుననెను. 26 తరువాత యెహోషువ వారిని కొట్టి చంపి
అయిదు చెట్లమీద వారిని ఊరిదీసెను; వారి శవములు సాయంకాలమువరకు ఆ చెట్లమీద వ్రేలాడుచుండెను. 27 ప్రొద్దు గ్రుంకు
సమయమున యెహోషువ సెలవియ్యగా జనులు చెట్లమీదనుండి వారిని దించి, వారు దాగిన గుహలోనే ఆ శవములను పడవేసి ఆ
గుహద్వారమున గొప్ప రాళ్లనువేసిరి. ఆ రాళ్లు నేటిరకున్నవి.

***The kings are taken, their armies defeated, and they are put to death.*** 10:15 And Joshua returned, and all Israel with him, unto the camp to Gilgal. 10:16 But these five kings fled, and hid themselves in a cave at Makkedah. 10:17 And it was told Joshua, saying, The five kings are found hid in a cave at Makkedah. 10:18 And Joshua said, Roll great stones upon the mouth of the cave, and set men by it for to keep them: 10:19 And stay ye not, *but* pursue after your enemies, and smite the hindmost of them; suffer them not to enter into their cities: for the LORD your God hath delivered them into your hand. 10:20 And it came to pass, when Joshua and the children of Israel had made an end of slaying them with a very great slaughter, till they were consumed, that the rest *which* remained of them entered into fenced cities. 10:21 And all the people returned to the camp to Joshua at Makkedah in peace: none moved his tongue against any of the children of Israel. 10:22 Then said Joshua, Open the mouth of the cave, and bring out those five kings unto me out of the cave. 10:23 And they did so, and brought forth those five kings unto him out of the cave, the king of Jerusalem, the king of Hebron, the king of Jarmuth, the king of Lachish, *and* the king of Eglon. 10:24 And it came to pass, when they brought out those kings unto Joshua, that Joshua called for all the men of Israel, and said unto the captains of the men of war which went with him, Come near, put your feet upon the necks of these kings. And they came near, and put their feet upon the necks of them. 10:25 And Joshua said unto them, Fear not, nor be dismayed, be strong and of good courage: for thus shall the LORD do to all your enemies against whom ye fight. 10:26 And afterward Joshua smote them, and slew them, and hanged them on five trees: and they were hanging upon the trees until the evening. 10:27 And it came to pass at the time of the going down of the sun, *that* Joshua commanded, and they took them down off the trees, and cast them into the cave wherein they had been hid, and laid great stones in the cave's mouth, *which remain* until this very day.

## దక్షిణ ప్రదేశమును యెహోషువ జయించి వశపరచుకొనుట

28 ఆ దినమున యెహోషువ మక్కేదాను పట్టుకొని దానిని దాని రాజును కత్తివాతను హతము చేసెను. అతడు వారిని దానిలోనున్న వారి

నందరిని నిర్మూలము చేసెను; యెరికో రాజునకు చేసినట్లు మక్కేదా రాజునకు చేసెను.  29 యెహోషువయు అతనితోకూడ ఇశ్రాయేలీ
యులందరును మక్కేదానుండి లిబ్నాకు వచ్చి లిబ్నా వారితో యుద్ధముచేసిరి. 30 యెహోవా దానిని దాని రాజును  ఇశ్రాయేలీయులకు
అప్పగింపగా వారు నిశ్శేషముగా దానిని దానిలోనున్న వారినందరిని కత్తివాతను హతము చేసిరి.   అతడు యెరికో రాజునకు చేసినట్లు
దాని రాజునకును చేసెను. 31 అంతట యెహోషువయు అతనితోకూడ ఇశ్రాయేలీయు లందరును లిబ్నానుండి లాకీషుకు వచ్చి దానిని
దగ్గరకు దిగి లాకీషు వారితో యుద్ధముచేయగా 32యెహోవా లాకీషును ఇశ్రాయేలీయుల చేతికి అప్పగించెను. వారు రెండవ  దినమున
దానిని పట్టుకొని  తాము లిబ్నాకు చేసినట్లే  దానిని దానిలోనున్న వారినందరిని కత్తివాత హతము చేసిరి.  33 లాకీషుకు సహాయము
చేయుటకు గెజెరు రాజైన హోరాము రాగా యెహోషువ నిశ్శేషముగా అతనిని అతని జనులను హతము చేసెను. 34 అప్పుడు
యెహోషువయు  అతనితోకూడ ఇశ్రాయేలీయులందరును లాకీషునుండి ఎగ్లోనునకును వచ్చి  దాని యెదుట దిగి  దాని  నివాసులతో
యుద్ధము చేసి 35 ఆ దినమున దానిని పట్టుకొని కత్తివాతను  వారిని హతముచేసిరి.  అతడు లాకీషుకు చేసినట్లే దానిలో నున్నవారిని
ఆ దినము నిర్మూలము చేసెను.    36 అప్పుడు   యెహోషువయు అతనితోకూడ ఇశ్రాయేలీయు లందరును ఎగ్లోను నుండి హెబ్రోను
మీదికి పోయి దాని జనులతో యుద్ధము చేసి 37  దానిని పట్టుకొని దానిని దాని రాజును దాని సమస్త పురములను దానిలోనున్న వారి
నందరిని కత్తివాతను హతము చేసిరి. అతడు ఎగ్లోనుకు చేసినట్లే దానిని దానిలోనున్న వారినందరిని నిర్మూలము చేసెను. 38 అప్పుడు
యెహోషువయు అతనితోకూడ ఇశ్రాయేలీయు లందరు దెబీరువైపు తిరిగి దాని జనులతో  యుద్ధముచేసి    39 దానిని దాని రాజును
దాని సమస్త పురములను  పట్టుకొని  కత్తివాతను  హతము  చేసి దానిలో నున్నవారినందరిని నిర్మూలము చేసిరి.  అతడు హెబ్రోనుకు
చేసినట్లు,  లిబ్నాకును దాని రాజునకును చేసినట్లు,  అతడు దెబీరుకును దాని రాజునకును చేసెను.  40 అప్పుడు  యెహోషువ  మన్య
ప్రదేశమును దక్షిణ ప్రదేశమును షెఫేలా ప్రదేశమును చరియల ప్రదేశమును వాటి  రాజులనందరిని  జయించెను.   ఇశ్రాయేలీయుల
దేవుడైన యెహోవా ఆజ్ఞాపించినట్లు అతడు శేషమేమియు లేకఉండ  ఊపిరిగల సమస్తమును నిర్మూలము చేసెను. 41 కాదేషు బర్నేయ
మొదలుకొని గాజావరకు  గిబియోను వరకు  గోషేను దేశమంతటిని  యెహోషువ జయించెను.   42 ఇశ్రాయేలు దేవుడైన యెహోవా
ఇశ్రాయేలీయుల పక్షముగా యుద్ధము చేయుచుండెను గనుక ఆ సమస్త రాజుల నందరిని వారి దేశములను  యెహోషువ ఒక దెబ్బతోనే
పట్టుకొనెను. 43 తరువాత యెహోషువయు అతనితో కూడ ఇశ్రాయేలీయు లందరును గిల్గాలులోని పాళెమునకు తిరిగి వచ్చిరి.

***Seven other kings defeated and slain.*** 10:28 And that day Joshua took Makkedah, and smote it with the edge of the
sword, and the king thereof he utterly destroyed, them, and all the souls *that were* therein; he let none remain: and he did to the
king of Makkedah as he did unto the king of Jericho. 10:29 Then Joshua passed from Makkedah, and all Israel with him, unto
Libnah, and fought against Libnah: 10:30 And the LORD delivered it also, and the king thereof, into the hand of Israel; and he
smote it with the edge of the sword, and all the souls that *were* therein; he let none remain in it; but did unto the king thereof as
he did unto the king of Jericho. 10:31 And Joshua passed from Libnah, and all Israel with him, unto Lachish, and encamped
against it, and fought against it: 10:32 And the LORD delivered Lachish into the hand of Israel, which took it on the second day,
and smote it with the edge of the sword, and all the souls that *were* therein, according to all that he had done to Libnah. 10:33
Then Horam king of Gezer came up to help Lachish; and Joshua smote him and his people, until he had left him none remaining.
10:34 And from Lachish Joshua passed unto Eglon, and all Israel with him; and they encamped against it, and fought against it:
10:35 And they took it on that day, and smote it with the edge of the sword, and all the souls that *were* therein he utterly
destroyed that day, according to all that he had done to Lachish. 10:36 And Joshua went up from Eglon, and all Israel with him,
unto Hebron; and they fought against it: 10:37 And they took it, and smote it with the edge of the sword, and the king thereof,
and all the cities thereof, and all the souls that *were* therein; he left none remaining, according to all that he had done to Eglon;
but destroyed it utterly, and all the souls that *were* therein. 10:38 And Joshua returned, and all Israel with him, to Debir; and
fought against it: 10:39 And he took it, and the king thereof, and all the cities thereof; and they smote them with the edge of the
sword, and utterly destroyed all the souls that *were* therein; he left none remaining: as he had done to Hebron, so he did to Debir,
and to the king thereof; as he had done also to Libnah, and to her king. 10:40 So Joshua smote all the country of the hills, and of
the south, and of the vale, and of the springs, and all their kings: he left none remaining, but utterly destroyed all that breathed, as
the LORD God of Israel commanded. 10:41 And Joshua smote them from Kadesh-barnea even unto Gaza, and all the country of
Goshen, even unto Gibeon. 10:42 And all these kings and their land did Joshua take at one time, because the LORD God of Israel
fought for Israel. 10:43 And Joshua returned, and all Israel with him, unto the camp to Gilgal